పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

పాణ్యం : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలో మొత్తం 13 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా.. 561 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 439 మంది ఉత్తీర్ణులై 78 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న బీసీ బాలికల పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. బలపనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో7 7 శాతం ఉత్తీర్ణ సాధించగా హర్షియా బేగం 581 మార్కులు సాధించింది. మద్దూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 74 శాతం..సునాయన (562), గోరుకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 68 శాతం.. మణివిద్య (461), పాణ్యం హైస్కూల్ 60 శాతం బి వైష్ణవి (568), కొండజుటూరు హైస్కూల్ 50 శాతం.. ప్రతాప్ (532), కౌణిదేడు హైస్కూల్ 76 శాతం ఉత్తీర్ణుల వ్వగా.. బి. సారిక 508 మార్కులు సాధించింది. అదే విధంగా తమ్మరాజుపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాల 92 శాతం, ఎం ప్రవీణ్‌కుమార్ (525), కస్తురిబా గాంధీ బాలికల పాఠశాల విద్యాలయం 86 శాతం, సి. జయలక్ష్మి (525), ఏపీ మోడల్ స్కూల్ 91 శాతం, కారుణ్యసాయి (566), ఆశ్రమమ పాఠశాల 75 శాతం, ఎస్ హిందూ (570), ఏపీటీడబ్ల్యూఆర్ ఎస్ నెరవాడ మెట్ట 56 శాతం, ఆర్ పూజ (523) , ఎపీటీబ్ల్యుర్ బాయ్స్ పాణ్యం 83 శాతం.. దినేష్‌నాయక్ (561), మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల పాఠశాల నెరవాడ మెట్ట వందశాతం సాధించగా బి. హరికా 589 మార్కులు సాధించింది. కాగా బలపనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదవుతున్న రసూల్లాపేటకు చెందిన ఎం జాఫర్‌వలి, జహరాబీల కుమార్తె ఎం హర్షియాబేగం 581మార్కులు సాధించడంతో ఎంఈఓ కోటయ్య, హెచ్‌ఎం నారాయణ, సిబ్బంది అభినందించి స్వీట్స్ తినిపించారు.

➡ అలాగే పాణ్యంలోని విజయానికేతన్ పాఠశాలలో 278 మందికి గాను 271మంది ఉత్తీర్ణత సాధించారు. లావణ్య 595 మార్కులు సాధించింది.

➡ కేశవరెడ్డి పాఠశాలలో 336 మందికి గాను 332 మంది ఉత్తీర్ణత సాధించారు. జి. నాగసత్యమణికంఠ, అభినయ్‌రెడ్డిలకు 596మార్కులు వచ్చాయి.

➡ కేఆర్ఆర్ పాఠశాలలో 32మందికి గాను 31మంది పాస్ కాగా, వి. స్ఫూర్తి 586 మార్కులు సాధించడం జరిగింది.

➡ ఎస్ఎల్‌జి పాఠశాలలో ఏడుగురికి 6 మంది ఉత్తీర్ణత సాధించారు. లీలాదేవి 572మార్కులు సాధించింది.



బలపనూరు విద్యార్థిని హర్షియాబేగం(581)కు స్వీట్ తినిపిస్తున్న ఎంఈఓ కోటయ్య, హెచ్‌ఎం నారాయణ

మెరిసిన విద్యా కుసుమాలు

ఓర్వకల్లు : ఈ ఏడాది పదో తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి మెరిశారు. మొత్తం 16 పాఠశాలల్లో 895 మందికి గాను 585 మంది ఉత్తీర్ణులై 65.36 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాధికారులు వెల్లడించారు. కాల్వబుగ్గ గురుకుల పాఠశాలలో 78 మంది పరీక్షలురాయగా వంద శాతం ఉత్తీర్ణులయ్యారు. డి. మహబూబ్‌బాష(587), ఉదయ్‌కుమార్(586), మదన్(586), కిరణ్(585) మార్కులు సాధించగా, మిగతా 58 మంది విద్యార్థులు 500 మార్కులపైగా సాధించారు. లొద్దిపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 46 మందికి 21 మంది పాసై 46 శాతం ఉత్తీర్ణత సాధించగా,



బాల హరిక (589)నెనావత్ జయమాధవీ బాయి(588),ఎద్దినేని మణివర్షిత (584)

పాఠశాలకు చెందిన జి. ధర్మసాయి(584) సాధించాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(హుసేనాపురం)లో 50 మందికి 36 మంది పాసై 72 శాతం, మీదివేముల జెడ్పీ హెచ్‌ఎస్-48 శాతం, నన్నూరులో 128 మందికి 60 మంది పాసై 47 శాతం, ఓర్వకల్లులో 116 మందికి 58 మంది పాసై 50 శాతం, శకునాలలో 44 మందికి 28 మంది పాసై 64 శాతం, సోమయాజులపల్లెలో 30 మందికి 26 మంది పాసై 87 శాతం, ఉయ్యాలవాడలో 65 మందికి 34 మంది పాసై 52 శాతం, పూడిచెర్లలో 20 మందికి 10 మంది పాసై 50 శాతం, కన్నమడకలలో 25 మందికిగాను 19 మంది పాసై 76 శాతం ఫలితాలు సాధించారు. అలాగే ఏపీ మోడల్ స్కూల్‌లో 93 మందికి గాను, 68 మంది పాసై 73 శాతం , కేజీబీవీ పాఠశాలలో 40 మందికి 36 మంది పాసై 90 శాతం, బాలభారతి పాఠశాలలో 30 మందికి 30 మంది పాసై 95 శాతం, 100 శాతం, కాకతీయ స్కూల్‌లో 13 మందికి 11 మంది పాసై 85 శాతం, బుగ్గరామేశ్వర హై స్కూల్‌లో 36 మందికి 31 మంది పాసై 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు.

గడివేముల..

గడివేముల: గడివేముల జెడ్పీ స్కూల్ 96 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా61 మంది పాసయ్యారు. జెడ్పీ స్కూల్ గడిగరేవుల 69 మంది విద్యార్థులు హాజవ్వగా 52 మంది ఉత్తీర్ణత సాధించారు. జెడ్పీ పాఠశాల కరిమద్దెల 23 మందికి గాను 20 మంది విద్యార్థులు, జెడ్పీ స్కూల్ గని 71 మందికి గాను42 మంది పాసయ్యారు. ఏపీ మోడల్ స్కూల్ 72 మందికి 59 మంది, కస్తూరిబాలో 40 విద్యార్థినులు పరీక్షలకు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.



మహబూబ్‌బాష,(587),ఉదయ్‌కుమార్(586),మధన్(586)కిరణ్‌కుమార్(585)ధర్మసాయి(584)సాయినాథ్ (579)

ఈ ఏడాది గత ఏడాది కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలకు చెందిన స్వామినాథ్ 579, శ్రీ భారతి 577, త్రివేణి 573 సాధించారు.



ఎస్. అజ్మల్ బాషా, పి. షాజిదా, కె. దీపికా, బి. మమత, పి. శైలజ, డి. చరిత

కల్లూరులో 55.02శాతం ఉత్తీర్ణత

కల్లూరు: మండలంలోని గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో మొత్తం 18 ఉన్నత పాఠశాలలు ఉండగా మొత్తం 1,105 మంది పరీక్షలకు హాజరుకాగా... 608 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో 55.02శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లక్ష్మీపురంలో 91శాతం, ఏపీ మోడల్ స్కూల్, పెద్దపాడు 88 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎ.గోకులపాడు 86 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్ల 75 శాతం ఫలితాలు సాధించాయి. కల్లూరు అర్బన్ డబ్ల్యూసీ, కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంగనపాడు 27శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నటేకూరు 35శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉలిందకొండ 36 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బస్తిపాడు 36, నీలం రామచంద్రయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల 37శాతం సాధించాయి. కాగా కల్లూరు అర్బన్, శరీన్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ అజ్మల్ బాషా 583, పెద్దపాడు దామోదరం సంజీవయ్య బాలికల ఉన్నత పాఠశాలలో పి. సాజిదా 571, కె. దీపికా 566 మార్కులు సాధించారు.

➡ జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలలో ఆదర్శ పాఠశాల పెద్దపాడు నిలిచిందని ప్రిన్సిపాల్ ఈరనరావు, వైస్ ప్రిన్సిపల్ చంద్రోశేఖర్‌రెడ్డి తెలిపారు. పాఠశాల నుంచి మొత్తం 93 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 83 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బి. మమత 565, పి. శైలజ 563, ఎస్.తబుస్సుమ్ 560 మార్కులు సాధించారు.

➡ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) మైనార్టి, లక్ష్మీపురం పాఠశాల నుంచి 33 మంది పరీక్షలకు హాజరు కాగా 30 మంది ఉత్తీర్ణులై 91శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ ఉమాదేవి తెలిపారు. డి. చరిత 541, ఎం. లక్ష్మి ప్రసన్న 540, ఎస్. హసీనా 527 మార్కులు సాధించారు.



రక్షిత రెడ్డి-576 శ్రావణి- 569 జయలక్ష్మి-575 ఉషారాణి- 570 శరత్‌కుమార్-555 సుజాత -551 వినయ్‌కుమార్ -548

పదిలో మెరిసిన విద్యార్థులు

కోడుమూరు రూరల్: పదో తరగతి ఫలితాల్లో కోడుమూరు మండల విద్యార్థులు సత్తా చాటారు. రైతు కుటుంబాలు, చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, కార్మికుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కోడుమూరు మోడల్ స్కూల్‌కు చెందిన గద్వాల సోహెల్ అత్యధికంగా 583 మార్కులు, మహమ్మద్ అల్తాఫ్ 547 మార్కులు సాధించారు. బాలికల హైస్కూల్‌కు చెందిన తస్లీమ్ కౌసర్ 577, శ్రావణి 569, నవ్య హరిణి 554, అఖిల 554 మార్కులు సాధించారు. అలాగే కోడుమూరు హైస్కూల్‌కు చెందిన దుర్గప్రసాద్ 564, సాయబ్ మాలిక్ 559, ప్యాలకుర్తి హైస్కూల్‌కు చెందిన శ్రీనివాసులు 540 మార్కులు సాధించి సత్తా చాటారు. మండలంలో మొత్తం 1001 విద్యార్థులు పది పరీక్షలు రాయగా 502 మంది పాసై ఉత్తీర్ణత శాతం 50.14గా ఉందని ఎంఈఓ తైమూర్ బాషా తెలిపారు.

గూడూరులో..

అలాగే గూడూరు మండలంలో మొత్తం 386 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 214మంది విద్యార్థులు పాసై 62.25 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ సునీలమ్మ తెలిపారు. గూడూరు బాలికల హైస్కూల్‌కు చెందిన అర్షియా సనా 583, సౌమ్య భారతి 569 మార్కులతో ప్రతిభ కనబరిచారు. చనుగొండ్ల హైస్కూల్‌కు చెందిన వరుణ్‌సందీప్ 582, జూలకల్ మోడల్ స్కూల్‌కు చెందిన జయలక్ష్మి 575, ఉషారాణి 570, పెంచికలపాడు హైస్కూల్‌కు చెందిన సుష్మిత 560 మార్కులు సాధించారు.

రూరల్‌లో 55 శాతం ఉత్తీర్ణత

కర్నూలు(రూరల్): కర్నూలు రూరల్ మండలంలో 55 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వినోద్ కుమార్ తెలిపారు. మొత్తం 889 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 492 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా పంచలింగాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో 40 మందికి 40 మంది పాస్ అయ్యారు.

సి.బెళగల్‌లో 53.29 శాతం ఉత్తీర్ణత

సి.బెళగల్: మండలంలో 53.29 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జ్యోతి తెలిపారు. మొత్తం 700 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 373 మంది పాస్ అయినట్లు వెల్లడించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో 82.22 శాతం పాస్‌తో మొదటి స్థానంలో నిలవగా పోలకల్ జెడ్పీ స్కూల్ 34.57 శాతం ఉత్తీర్ణతో చివరి స్థానంలో నిలిచింది. కేజీబీవీలో గొల్ల పుష్పావతి 540, భార్గవి 527, మాధవి 524 మార్కులతో ప్రతిభ కనబరిచారు. బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శరత్ కుమార్ 555, మనోజ్ 538, కుమార్ 513 మార్కులు సాధించారు. అలాగే గురుకుల పాఠశాల విద్యార్థి శరత్ కుమార్ 555, సంగాల విద్యార్థిని సుజాత 551, వినయ్‌కుమార్ 548 మార్కులు పొందారు.



583 మార్కులు సాధించిన గద్వాల సోహెల్‌ను సత్కరిస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి



577 మార్కులు సాధించిన తస్లీమ్ కౌసర్‌కు స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు

క్లుప్తంగా

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి



రెవెన్యూ అధికారులకు ఫోన్‌లో సమస్యలు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

పాణ్యం : మండల పరిధిలోని పిన్నాపురం గ్రామంలో నెలకొన్న భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి త్వరగా పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మె ల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. బుధవా రం పాణ్యంలోని పార్టీ కార్యాలయం వద్ద పలు గ్రామాల ప్రజలతో మాట్లాడారు. ఈ క్రమంలో పిన్నాపురం గ్రామంలోని పలువురు తమ భూ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు ఆలస్యం చేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా.. ఫోన్ చేసి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నప్పటికీ రైతులకు ఎందుకు న్యాయం చయడం లేదని నిలదీశారు. గత కొన్ని నెలల నుంచి రైతులను కార్యాలయాల చూట్టూ తిప్పుతున్నారని, చివరికి రైతులతో మాట్లాడేందుకు అధికారులు సమయం ఇవ్వక పోవడమేంటని మండిపడ్డారు. పిన్నాపురం గ్రామంలో నెలకొన్న భూ సమస్యపై ప్రత్యేకంగా టీమ్‌ను కేటాయించి పరిష్కారం చూపాలన్నారు. అనంతరం తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డితో సమావేశమై.. భూ సమస్యలు వారికి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూస్తామని తహసీల్దార్ బదులిచ్చారు. అంతకు ముందు రసూల్లాపేటకు చెందిన వెంటకసుబ్బయ్య కుమారుడి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, వైఎస్సార్‌సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మయ్య, వడ్డుగండ్ల రాముడు, ఎల్లకిట్టు, కుసుమన్న తదితరులు పాల్గొన్నారు.

ఈ-కేవైసీ చేయించుకోవాలి

కల్లూరు: రేషన్ కార్డులో పేర్లున్న వారు ఈ నెలాఖరు కల్లా ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఎస్ఓ వెంకట్‌రాజు తెలిపారు. బుధవారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో అర్బన్ వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్ల వద్ద ఈ-కేవైసీ చెయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివరాం, ఆర్ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

కల్లూరు : కల్లూరు అర్బన్ కాలనీలో గత కొన్ని రోజుల నుంచి తాగునీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అశోక్ నగర్ పంప్ హౌస్, మునగలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌లను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగు నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రిడ్జ్ స్కూల్‌లో 'స్వర' మహోత్సవం

కల్లూరు: లక్ష్మీపురం సమీపంలోని రిడ్జ్ పాఠశాలలో బుధవారం స్వర మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, ఆఫీసర్ కమాండిగ్ 9(ఏ) బాలికల బెటాలియన్ కల్నల్ జోబీ ఫిలిప్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.విద్యార్థులు వివిధ సాస్కృతిక కార్యక్రమాలు, సంగీత స్వర మాధుర్యంతో ప్రేక్షకులను అలరించారు.కార్యక్రమంలో సీఈఓ గోపీనాథ్, చైర్మన్ మోహన్ పాల్గొన్నారు.

త్వరితగతిన నష్ట పరిహారం అందజేయండి



తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షిస్తున్న జేసీ

కర్నూలు(రూరల్): నంద్యాల చెక్‌పోస్టు నుంచి గార్గేయపురం వరకు రోడ్డు నిర్మాణానికి భూములు కోల్పోయే యాజమానులకు త్వరగా నష్టపరిహారం అందజేసి పనులను వేగవంతం చేయాలని జేసీ నవ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కర్నూలు తహసీల్దార్ కార్యాలయంలో నేషనల్ హైవే డిప్యూటీ కలెక్టర్ సునీత, తహసీల్దార్ రమేష్‌బాబుతో సమీక్షించారు.

అంబేడ్కర్ నాటక ప్రదర్శన

కర్నూలు(రూరల్): మండల పరిధిలోని ఉల్చాలా రైతుసేవా కేంద్రం ఆవరణలో బుధవారం అంబేడ్కర్ ఆధునిక నాటక ప్రదర్శన నిర్వహించారు. ఆయన జీవిత చరిత్ర, అనగారిన వర్గాల కోసం చేసిన పోరాటాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రఘువేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్లా పాల్గొన్నారు.

ఆలయ భూముల వేలంలో తగ్గిన ఆదాయం

ఓర్వకల్లు : మండల కేంద్రమైన ఓర్వకల్లు గ్రామంలో ఆలయ భూముల వేలంలో ఆదాయం భారీగా తగ్గినట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఆలయ భూములకు బహిరంగ వేలం నిర్వహించారు. కాల్వబుగ్గ ఈఓ మద్దిలేటి పర్యవేక్షణలో ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి వేలం పాటలు నిర్వహించారు. ఇందులో గ్రామంలో నాగేశ్వరస్వామి, రామస్వామి, చెన్నకేశవస్వామి దేవస్థానాలకు సంబంధించిన 206 ఎకరాల భూములను ఏడాది కాలం పాటు కౌలు అనుభవించుటకు గాను వేలాలు నిర్వహించారు. ఈ ఏడాది మొత్తం రూ.21,42000లు రాగా, ఇదే భూములపై గత ఏడాది రూ.22,94000 లు వచ్చినట్లు దేవదాయ శాఖాధికారులు తెలిపారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది రూ.1.52000 ఆదాయం తగ్గినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది రమణ, నాగేంద్ర, నాగరాజు, శేఖర్‌నాయుడు, గ్రామ నాయకులు లక్ష్మీకాంతారెడ్డి, గోవిందరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనానికి వచ్చి.. బిల్డింగ్‌పై నుంచి దూకి



చికిత్స పొందుతున్న శంకర్ హెంబ్రమ్

పాణ్యం: దొంగతనానికి వచ్చిన ఓ వ్యక్తి భవనంపై నుంచి కిందకు దూకి గాయాల పాలయ్యాడు. పాణ్యం పోలీసు లు తెలిపిన వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రానికి చెందిన శంకర్ హెంబ్రమ్ అనే వ్యక్తి బెంగళూరులోని ఓ కంపెనీలో హెల్పర్‌గా పని చేస్తున్నారు. మంగళవా రం స్వస్థలానికి బెంగళూరు నుంచి బయలుదేరాడు. మార్గమధ్యంలో పాణ్యం రైల్వే స్టేషన్ వద్ద దిగిన అతను రాత్రి 10 గంటల సమయంలో స్టేషన్ సమీపంలోని ఓ ఇంట్లో చోరీ చేసేందుకు చొక్కా లేకుండా మిద్దె ఎక్కి నక్కాడు. బుధవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో మిద్దె ఎక్కిన ఇంటి యజమానిని చూసి పై నుంచి కిందకు దూకాడు. ఈ ఘటనలో తలకు గాయం కావడంతో స్థానికులు స్థానికులు పాణ్యం సీహెచ్‌సీకి తరలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఆసుపత్రికి చేరుకుని విచారిస్తున్నారు. కాగా పట్టుబడిన శంకర్ హెంబ్రమ్ గురించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా అప్పుడప్పుడూ అతనికి మతిస్థిమితం సరిగ్గా ఉండదని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.

ఐక్యంగా పోరాడుదాం

కల్లూరు: సమాజంలో సమానత్వ సాధనకై పోరాడుద్దామని ఐద్వా నాయకురాలు నిర్మలమ్మ, జిల్లా కార్యదర్శి అలివేలమ్మ పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరు అర్బన్ 30వ వార్డు శరీన్‌నగర్‌లో ఐద్వా బృందం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు.

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి




ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐటీయూ నాయకులు

కోడుమూరు రూరల్: గూడూరులో కూలి పని కోసం వెళ్లి మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు కోరారు. బుధవారం ప్రమాదంలో చనిపోయిన బోయ మధు, కాకి సోమన్న మృతదేహాలను సీఐటీయూ నాయకులు సందర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. పొట్ట కూటి కోసం కూలి పనికి వెళ్లి మట్టి పెళ్లలు మీద పడి కార్మికులు మృతి చెందడం ఎంతో విచారకరమన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సీపీఎం మండల కార్యదర్శి మోహన్, సీఐటీయూ నాయకులు గుంటప్ప, మోహన్, దానమన్న, చిన్న రాజు, సురేష్, చిరంజీవి పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం

ఓర్వకల్లు : మండలంలోని సోమయాజులపల్లె గ్రామంలో సుంకులాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్టాపన, బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలలో భాగంగా బుధవారం గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు తలపై బోనాలు పెట్టుకొని అమ్మవారి గుడివద్దకు తరలివెళ్లారు. అమ్మవారి ప్రతిమను ట్రాక్టర్‌పై వుంచి భాజాభజంత్రీలు, కోలాటాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహన్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు, హోమాలు జరిగాయి.

నేడు తిమ్మగురుడుస్వామి రథోత్సవం



తిమ్మగురుడుస్వామి చిత్రపటం

కోడుమూరు రూరల్: గూడూరులో వెలసిన శ్రీతిమ్మగురుడు స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం రథోత్సవాన్ని నిర్వహించేందుకు దేవదాయశాఖ అధికారులు, గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలివస్తారు. వారం రోజుల పాటు సాగే జాతరలో వ్యవసాయానికి సంబంధించిన ఎద్దులు, వ్యవసాయ సామగ్రిని కొనుగోలు చేసేందుకు రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతారు.

వైభవంగా ప్రారంభ రథోత్సవం

శ్రీతిమ్మగురుడు స్వామి తిరునాల్లో భాగంగా బుధవారం ప్రారంభ రథోత్సవాన్ని ప్రజలు వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు.



సిద్ధమైన రథం

ట్రాక్టర్‌పై అమ్మవారి ప్రతి